అడల్ట్స్ ఓన్లీ కథ!

పడమటి చెలి ఒడిలో సేద తీర్చుకొని, సంతృప్తిగా చిరునవ్వులు చిందిస్తూ... సూర్యుడుదయించి అర గంటయింది.

బజర్ శబ్దానికి ఒక్కసారిగా ఉలిక్కిపడి నిద్రలేచింది ప్రియదర్శిని.

బెడ్‌మీద నుంచి లేవటానికి ప్రయత్నించింది. అస్తవ్యస్తంగా పడుంది చీర. దానిపై శ్రీవారు ఆదమరచి నిద్రపోతున్నారు. మెల్లిగా లాగింది. రాలేదు. శ్రీవారిని కదిపి, చీర తీసుకోటానికి ప్రయత్నించింది. అయినా ప్రయోజనం లేదు.

బయట నుంచి పాలవాడు పిలుస్తున్నాడు. ప్రియదర్శినికి ఒళ్ళు మండింది.

బయట పాలవాడి గోల... లోపల 'ఆ ...సున' చీర తీసుకోనియ్యకుండా మొద్దునిద్ర!

శ్రీవారిని బలంగా పక్కకు నెట్టి, చీర ...సుకుందామె. ఆ తోపుతో మెలుకువ వచ్చింది పార్థసారధికి.

''ఏమయింది ప్రియా... ?'' ముద్దుగా అడిగేడతను.

''ఇంకా ఏం కావాలండీ? ఇంకా సేపు ఇలానే పడుకుంటే మళ్ళీ రాత్రవుతుంది'' చిరుకోపంగా అందామె.

''మళ్లీ రాత్రయితే సంతోషమే కదా! ఎంచక్కా నీ కౌగిట్లో ఒదిగిపోవచ్చు'' మత్తుగా అంటూ నడుం చుట్టూ చేయి వేసేడతను.

''ఉ... ఉ! చాల్లెండి!'' మృదువుగా ప్రక్కకి తోసిందామె.

''ఇంతవరకూ నిద్ర లేవకపోయేసరికి, చుట్టుప్రక్కలవారు ఏమనుకుంటున్నారో?!'' గబగబా చీర కట్టుకోసాగిందామె.

''అయ్యో! నా మతిమండా! పాలవాడున్నాడో, వెళ్లిపోయేడో... ! త్వరగా వెళ్లి గిన్నె పట్టండి. నేను చీర చుట్టుకునేసరికి లేటవుతుంది..''

పార్థసారధి బెడ్‌మీంచి లేచి బయటికి ...వబోయేడు. ''అయ్యయ్యో! అలానే వెళ్తా...?'' అంది విసుగ్గా భర్తవైపు లుంగీ విసురుతు

లుంగీ అందుకొని, ఆతృతగా చుట్టుకుంటూ డోర్ వద్దకు నడిచేడతను. అంతవరకు ప్రియదర్శిని ముఖంలో ఉన్న విసుగు, కోపం మాయమయింది. శ్రీవారలానే బయటికెళ్తే... ఎలా వుండేదోనని తలుచుకుంటూ తెరలు తెరలుగా నవ్వుకోసాగిందామె.



పార్థసారధి గభాల్న డోర్ తెరిచి, పాలగిన్నె ముందుకు చాచేడు.

మరుక్షణం పాలవాడికి బదులుగా పక్కింటి బామ్మ కనిపించేసరికి అవాక్కయిపోయేడతను!

నవ్వును ఆపుకుంటూ, పాలుపోస్తూ అందామె. ''ఎంతకూ తలుపులు తెరుచుకోకపోవటంతో నేనే పట్టాను. అమ్మాయి నిద్ర లేవలేదా? ఒంట్లో బాలేదా..?''

ఆ మాటకి ఇబ్బందిగా ఫీలవుతూ ''అ... అ... కాస్త 'సుస్తీ'గా వుంటేను'' అనేసి గబగబా లోనికి నడిచేడతను.

అతని మాటల్లోని తడబాటు వెనుక అసలు కారణమేమిటో గ్రహించి, ఆ వయసులో వున్నప్పుడు... తన శ్రీవారి చిలిపి అల్లరి స్ఫురించి నవ్వుతూ వెనుదిరిగింది బామ్మ.

కిచెన్‌రూమ్‌లో పాలు పెట్టి వస్తుండగా పార్థసా

# మల్లెపూలు

రధికి కాళ్లు లాగటం గమనించి, ని౯ ౯ొక్కు
కున్నాడు. తనిందాకా-ఆత్రుతలో ౯ ౯ాంచ
లేదు కానీ, కాళ్లు నిలబడటానికి ని౯ కరిస్తు
న్నాయి.

తడబడుతూ గబగబా నడిచి బెడ్‌పై ౯ాలబ
డ్డాడు. శ్రీమతింకా బెడ్‌పై పడుకొ౯ ౯ుండ
టంతో లాలనగా చెక్కిలి నిమురుతు ౯ూని
రాగం తీయసాగేడు.

''ముందు మీ కర్తవ్యమేమిటో గుర్తి ౯ండి''
బింకంగా అందామె.

''నా కర్తవ్యమేముందోయ్! ఎంచక
తయారై డ్యూటీకెళ్లటం..'' చేతులు ౯క్కి
మడిచి ఒంగుతూ అనేశేడు మామూ౯ ౯ా.

చురుగ్గా చూస్తూ అడిగిందామె. ''౯ ౯్రి
ఇచ్చిన మాటేం చేశారు?''

రాత్రిచ్చిన మాట గుర్తొచ్చి మనసం౯ నీరు
గారిపోయిందతనికి. ''అబ్బా... అస౯ ౯ాళ్లు
పీక్కుపోతున్నాయి. నా పనులే ఎవర౯ ౯ా
చేసి పెడితే బావుండనిపిస్తోంది.'' అన ౯ప
బాధగా.

''మీరిలా కూనిరాగం తీస్తారనే ము౯ ౯గా
చెప్పేను. వంట చేస్తారో, ఉపవాసమే
వుంటారో మీ ఇష్టం. నేను మాత్రం బె౯
మీంచి కదల్లేకపోతున్నాను.'' ప్రక్కకు ౯రి
కళ్ళు మూసుకుందామె.

''తప్పదా శ్రీమతీ... నాకీ చిత్రవ్యథ!
గోముగా అడిగేడతను.

''తప్పదు సార్! దీంట్లో నా ప్రమేయ౯ ౯ే
లేదు. మీరే కోరుకున్నారు. కోరిక తీరు ౯—'కాదు, కూడదు' అంటే
ఎలాగా?''

భార్యామణిలోని దర్పం చూశాక, అ౯ కళ్లలోని బాధ మాయమై పెది
మలపై చిరునవ్వులు విరిసేయి. అయిష్ట౯ ౯నే కిచెన్‌రూమ్ వంక నడిచేడ
తను.

ప్రియదర్శిని భర్తగారి అవస్థని చూస్తూ ౯ుసిముసిగా నవ్వుతూ, చేసేది
లేక అటూ ఇటూ కదులుతూ పడుకుం౯

కాసేపట్లోనే పార్థసారథి కాఫీ కలుపుక్ ౯డు. తన శ్రీమతికి ప్రేమగా
అందించేడు. ఆమె చిరునవ్వుతో
తీసుకుంది. అయినా దర్పం తగ్గ
లేదు.

ఒక్క గుక్క త్రాగినదల్లా...
గభాల్న ప్రక్కన పెడుతూ పైట
చెంగుతో నోరు తుడుచు
కుంటూ-ఉగ్ర స్వరూపిణిలా విరు
చుకుపడింది భర్తపై. ''కాఫీ పొడి
కలిపారా? వేపాకుపొడి కలి
పేరా?'' మేనేజర్ ఫ్యూన్‌ని మంద
లించినట్టు కోపంగా అడిగిందామె.

పార్థసారథి నీళ్లు నములసాగేడు.
బేల ముఖం పెట్టి ''ఏమైంది?''
అడిగేడు.

''ఇంకా ఏం కావాలండీ? కాఫీ కప్పుతో కషాయం అందించి. ఇంతకన్నా
'విషం' బాగుంటుంది.'' విరుచుకుపడిందామె.

నొచ్చుకుంటూ ''సారీ ప్రియా! కలపటం చేతకాలేదు.'' సంజాయిషీ
ఇచ్చుకున్నాడు.

''కాఫీ కలపటం కూడా మీకు చేతకాదని రాత్రే చెప్పేను. అయినా
విన్నారా..?! ముద్దులు, మురిపాలు... అంటూ నానా అల్లరి చేసేరు..''

రాత్రి తను చేసిన అల్లరి గుర్తొచ్చి, ఒక్కసారిగా అతనిలో నీరసం మాయ
మయింది. అతని పెదిమలపై
సరస దరహాస వెలుగు తొణికిస
లాడింది. అంతలోనే శ్రీమతి
ముఖంలోని గాంభీర్యాన్ని గమ
నించి, ఎగిసివొస్తున్న చిరునవ్వుని
అదిమిపట్టుకున్నాడు మునిపం
టితో.

''నేనెన్నోసార్లు చెప్పేను. ఆ
మల్లెపూలు పెట్టుకోవద్దని,
అయినా వినిపించుకోవు కదా!
మల్లెపూలు చూస్తే నా మనసూరు
కోదు. మత్తెక్కుతుంది. మైమరచి
పోతుంది. ఆ మత్తులో నువ్ ఒద్దం
టుంటే, మరింత హత్తుకుపోవా

## ఐరన్ లేడీ



పాశ్చాత్యదేశాలలో మహిళలు పురుషులకంటే ఎక్కువగా శ్రమిస్తుంటారు. క్రీడలలో అయితే ఇక చెప్పుకోనక్కరలేదు. ఈ మధ్య వార్సాలో జరిగిన మహిళల బాడీబిల్డింగ్ పోటీలో జర్మనీకి చెందిన కార్నెలియా జంకర్ 57 కిలోల కేటగిరీలో బంగారుపతకాన్ని సాధించింది. పురుషులతో సమానంగా ఈమె తన దేహదారుఢ్యాన్ని పెంచి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆ పోటీని తిలకించడానికి వచ్చిన వీక్షకులంతా ఈమెను ఐరన్‌లేడీ అని ముద్దుగా పిలిచారట. ఈ ఫొటోని చూస్తే వారన్న మాట నిజమేనేమో అనిపిస్తోంది కదూ!



లనిపిస్తుంది. నీలో అణువణువు ముద్దాడి, ు న మధ్య సరిహద్దు రేఖల్ని తుడిచి వేయాలనిపిస్తుంది.''

గోముగా చెపుతున్న శ్రీవారి మాటలకి ు మనసు తియ్యని భావనతో పూగిసలాడింది. పసిపిల్లాడై తన దేహాన్నం తడిమి తడిమి ముద్దాడు తుంటే, నిదురపోయిన కోరికలు బుసలుక ుతూ నిదురలేస్తాయి. ఆవేళ ప్పుడు- కోరికలు గుర్రాలయి దౌడు తీస్తు ే, కళ్లెం వేసి అదిమి పట్టటం మహానేరం. ఆ తరుణంలో కవ్విస్తూ, నవ్వి ్తూ... కర్తవ్యాన్ని గుర్తుచే యాలి.

భర్తని ఎప్పుడు, ఎలా నవ్వించాలో... క ించాలో... ఉడికించాలో, ఊర డించాలో సర్వం తెలిసిన విజ్ఞాని ప్రియదర ! అంతటి విజ్ఞానఖని సర్వస్వం పార్థసారథికే పరిమితం. అది అ ి అదృష్టం. ఆ అదృష్టమే అప్పుడప్పుడు నొప్పులతో సలుపుతుంది. ్తనడక నేర్పు తుంది. తియ్యని భావనని తెలుపుతుంది.

''మీరిలా శృతి మించుతారనే ఒద్దు మొ అన్నాను. అయినా వినకుండా పక్కింటి శై జాంటీ సిగలో తురిమింది. అంత అభిమా నంతో సిగలో తురిమిన మల్లెపూలని తీయటం భావ్యమా అని అలాగే వుంచాను తన తప్పేమీలేనట్లు వివరించింది ప్రియద ర్శిని.

''సరేలే! నా జాతకంలో ఈరోజిలాగే త రికి సేవలు చేస్తూ గడపాలని రాసిపెట్టుం ''
నీరసంగా అన్నాడు పార్థసారథి.

''ఈ ఒక్క రోజుకే ఇలాగయితే, ు ాంతం ఎలా గడపాలండీ. భర్త కొట్టినా, తిట్టినా ుగిమణిగి ఉండే భార్యలు... భర్తకు, బిడ్డలకు వండి ుతూ, అనునిత్యం ఇంటిల్లిపాదికి చాకిరీ చేసే ఇల్లాళ్లు కోకొల్ల . వారంతా ఎలా భరించా లండీ.''

'నా ఖర్మ! బ్రహ్మచారి వెళ్లి, సంసారితో ున బాధలు చెప్పుకున్నట్లుంది నా సంగతి?' తనకు తానే తిట్టుకుంటూ బయ ి గదిలోకి నడిచేడతను.

శ్రీవారి అవస్థని చూసి, ఎగిసివొస్తున్న న ్వుల్ని బిగించి, అతనినే గమనిం చసాగిందామె.

గదంతా ఊడ్చటం మొదలెట్టేడతను. కా ్ళు పీక్కుపోతుంటే... కూలబ డుతూ, లేస్తూ ఊడుస్తున్న శ్రీవారి తిప్ప చూస్తూ నవ్వాపుకోలేకపో యింది ప్రియదర్శిని.పార్థసారథి చీపురు ప ్కకు పడేసి వచ్చి బెడ్‌పై ఒరి గేడు అలసటగా. ''ఇక నా వల్ల కాదోయ్!

''నా వల్ల మాత్రం అవుతుందా! మీరయి లేచి ఆమాత్రమైనా తిరగగలు గుతున్నారు. నేనయితే నిలబడలేకపోతున్నా. అసలే బక్కప్రాణం నాది. అందులో ఈ మాయదారి నొప్పులు..''

ఇక తప్పదా? అన్నట్లు దిగులుగా చూశాడామె వంక.

''త్వరగా వంట పని ముగించండి. డ్యూటీకి టైమవుతుంది. అందులో ఈరోజు ఏదో అర్జెంట్ పనుందన్నారు.'' గుర్తుచేసిందామె.

వంట చేసేడు పార్థసారథి. ప్రియదర్శిని అతని వంట మెచ్చుకుంటూ ''ప్రతిరోజూ మీ చేతివంట తినే భాగ్యం ఎప్పుడు కలుగుతుందో!'' అంది దీర్ఘంగా నిట్టూర్చి క్రీగంట చూస్తూ.

''అంటే, నీకు నచ్చింది నా చేతి వంటా? లేక నా చేతి వాలకమా?''

''ఛీ... మీకెప్పుడూ అదే ధ్యాస!'' 'అదే' అన్న పదాన్ని నొక్కి పలికింది.

మరుక్షణం- అతని పెదిమలపై చిరునవ్వు మెరిసింది.

★★★

ఆఫీస్ నుంచి ఇంటికొచ్చేడు పార్థసారథి. వెహికిల్ సౌండ్ గుర్తుపట్టి, బయటికి వచ్చింది ప్రియదర్శిని సంతోషంగా.

''మల్లెపూలూ... చామంతీపూలూ..'' అని పూలమ్మే ఆవిడ గొంతు వినపడింది.

''ఏమండీ... మల్లెపూలు..?'' ప్రియదర్శిని అడగబోయేంతలోనే కసురుకున్నాడతను.

అతనెందుకు 'వద్ద'న్నాడో స్ఫురించి, సిగ్గుప డుతూ ు ి లోనికెళ్లిందామె.

భార్య తనని చూడకుండా మెల్లిగా బయటి కొచ్చి, వెహికిల్ డిక్కీ తెరిచేడు పార్థసారథి. దాంట్లోంచి రెండు కవర్స్ తీసుకొని, డిక్కీమూసి ఇంటి వెనక వైపు వెళ్లేడు.

ప్రియదర్శిని భర్తకోసం వెతుకుతూ ఇంటి వెనకకు వచ్చింది. భర్త చేస్తున్న పని గమనించి ఆశ్చర్యపోయిందామె!

చిన్న గుంట తవ్వి, మల్లెపూల తీగ నాటి, నీరుపోస్తున్నాడు పార్థసారథి! సిగ్గుపడుతూ చిరునవ్వుతో అతని వద్దకెళ్లింది ప్రియదర్శిని.

''మీకు మల్లెపూలు అంటే ఇష్టమా? లేక...?'' నర్మగర్భంగా అడిగిం దామె సిగ్గుపడుతూ.

మరో కవర్‌లోని మల్లెపూల దండని తీసి, ఆమె జడలో తురు ముతూ- మత్తుగా చెప్పేడతను ''మల్లెపూల పరిమళాన్ని నీతో ఆస్వాదిం చటం ఇష్టం!''

ఆ మాటకి సిగ్గుతో భర్తని అల్లుకుపోయిందామె.

★

''నేనెన్నోసార్లు చెప్పేను. ఆ మల్లెపూలు పెట్టుకోవద్దని, అయినా వినిపించుకోవు కదా! మల్లెపూలు చూస్తే నా మనసూరుకోదు. మత్తెక్కుతుంది. మైమరచిపోతుంది. ఆ మత్తులో నువ్ ఒద్దం టుంటే, మరింత హత్తుకుపోవాలనిపి స్తుంది. నీలో అణువణువు ముద్దాడి, మన మధ్య సరిహద్దు రేఖల్ని తుడిచి వేయాలనిపిస్తుంది.''




